తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
జ్రో. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
8 జనవరి 2026

పేజీలు : 08






## ఏజెన్సీ ప్రాంత వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- **రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన కొత్తగూడ ఐజేయూ బృందం**

**కొత్తగూడ జనవరి 7 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి కి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వినతిపత్రం అందజేసింది.ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న పాత్రికేయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వ పరంగా సరైన సహకారం అందడం లేదని ముఖ్యంగా నివాస సదుపాయాలు, సంక్షమ పథకాలు, భద్రత, వంటి అంశాల్లో స్పష్టమైన చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్కె..సల్మాన్ పాషా,శెట్టి పరుశురాం, తీగల ప్రేమ్ సాగర్, చాపల శ్రీనివాస్, బొజ్జ సునీల్,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో
# మంత్రి పొంగులేటి సమీక్ష

- **పాల్గొన్న మంత్రి సీతక్క ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్లు పలు శాఖల జిల్లా అధికారులు**




**హనుమకొండ ప్రతినిధి జనవరి 7 (జనంసాక్షి) :** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష పై హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో బుధవారం సమాచార, రెవిన్యూ, గృహ నిర్మాణాల శాఖల, ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షమల శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు కలెక్టర్లు పాల్గొన్నారుఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్కె గృహాలు, భూ భారతి, యూరియా, ధాన్య సేకరణ, ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్ స్టైల్ పార్క్, భద్రకాళి మాడవీధులు, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, వరద నివారణ పనులు తదితర అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా చూసుకోవాలని ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షమ పథకాలు అందేలా చూసుకోవాలని అధికారులు అరసత్వం వహించద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి,కేఆర్ నాగరాజు, మురళీ నాయక్, గండ్ర సత్యనారాయణ, కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ ఎం.డి వి.సి. గౌతమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని మిగతా 7లో..

## అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

- **రాష్ట్ర స్థాయి 6వ గిరిజన సంక్షేమ క్రీడా పోటీలు ప్రారంభించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు బ్యూరో/ ఏటూరునాగారం, జనవరి 7 (జనంసాక్షి) :** విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని,ఆదివాసీ గిరిజన విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యతను ప్రోత్సహించడం,ప్రతిభావంతులను గుర్తించడం, రాష్ట్ర స్థాయిలో అవకాశాలు కల్పించడమే 6వ రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షమ క్రీడా పోటీలు నిర్వహించే ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.రాష్ట్ర గిరిజన సంక్షమ శాఖ,గిరిజన కమిషన్ ఆధ్వర్యంలో ఐటిడిఏ ఏటూరునాగారం మండల కేంద్రంలోనీ జంబోరి మైదానంలో బుదవారం రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంబించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు, గిరిజన క్రీడాకారుల సంక్షమం కోసం కట్టుబడి ఉందని వారి ఎదుగుదలకు, అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడా పోటీలు ములుగు జిల్లాలో నిర్వహించడం చాలా గర్వకారణం అని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఆటపాటలతో పాటు చదువు లో కూడా ప్రతిభ కనబరచాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యాలయాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మంచి ఫలితాలతో ముందుకు సాగుతున్నారని అదేవిధంగా రాబోయే టెన్త్ ఇంటర్ వార్షిక పరీక్షలలో ప్రథమ స్థానంలో ఉండేలా చదవాలని సూచించారు. విద్యార్థి దశలోనే శరీర దృఢత్వం అలవర్చుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యమని,విద్యార్థులు శ్రమదానం చేయడం, ఇతరులకు సహాయం చేయడం వంటి మంచి లక్షణాలు నేర్చుకోవాలని పేర్కొన్నారు.స్మార్ట్ ఫోన్, టెలివిజన్ కు ఆకర్షితులైన పిల్లలు మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వసతి గృహాలలో ఉండే పిల్లలు ప్రతిరోజు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ చదువుకోవాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటమి సహజమని క్రీడలు స్నేహ పూర్వకంగా జరగాలని ఓడిపోయిన విద్యార్థులు తమలోపాలను తెలుసుకుంటూ రాబోయే క్రీడల్లో గెలుపు సాధించే విధంగా శ్రమించాలని ,గెలుపొందిన విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యలను సాధించడానికి కృషి చేయాలని స్పష్టం చేశారు.చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, గురువులను గౌరవించడం,పెద్దలను సంస్కారంతో మర్యాదపూర్వకంగా నమస్కారం అంటూ సంబోధించాలని,మహోన్నత వ్యక్తుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలని, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,గిరిజన క్రీడా శాఖ అధికారులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో జరుగుతున్న అభివృద్ధి, సౌకర్యాల పనుల్లో వేగం పెంచాలి

- **మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన.**
- **మేడారంలో సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్న...మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు బ్యూరో, జనవరి07(జనం సాక్షి):** జాతర సమీపిస్తుండటంతో మేడారంలో జరుగుతున్న అభివృద్ధి, సౌకర్యాల పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.బుధవారం తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్,ఐటిడిఏ పీవో చిత్ర మిశ్రాలతో కలిసి మేడారం మ్యూజియం,చిలకలగుట్ట, ఊరట్టం కాజ్ వే, జంపన్న వాగు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ శుక్రవారం లోపు ఆర్చ్ పిల్లర్లు,సంబంధిత నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మేడారంలో సభ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించిమిగతా 7లో..

# ఆలయాలకు పవిత్ర స్థలం... దేవుళ్ళ గుట్ట



**సారంగాపూర్,జనవరి7(జనం సాక్షి)**నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో దేవుళ్ళ గుట్ట స్థలం పవిత్రమయంగా మారిపోయింది. సారంగాపూర్ శివారు ఎత్తు భాగంలో ఉన్నటువంటి గుట్టలో అక్కడ సాయిబాబా మందిరం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, రేణుక ఎల్లమ్మ, సత్మార బాబా ఆలయం, విఠలేశ్వరుని మందిరం, బీరప్ప ఆలయం, పెద్దమ్మ తల్లి గుడి, మార్కండేయని మందిరం, శివుని ఆలయం అటుపక్కన చర్చ్ ఉండడం తో మొత్తం దేవులగుట్టగా మారిపోయింది. ఇక్కడ నిత్యం జనాలు ఏదో ఒక మందిరానికి రావడం మొక్కులు తీర్చుకోవడం పవిత్ర స్థలంగా మారిపోయింది. సారంగాపూర్ శివారు ఎత్తు భాగంలో ఉండడంతో పలు గ్రామాల నుండి భక్తులు వస్తు మొక్కులు తీర్చుకుంటున్నారు. వాటికి పక్కన జూనియర్ కాలేజ్ ఉండడంతో విద్యార్థులు ఆధ్యాత్మికంగా విశ్రాంతి సమయంలో ఆలయాల వద్ద ప్రశాంతంగా గడుపుతున్నారు. విభిన్న కులాల వారు ఇక్కడికి రావడం కలుసుకోవడం రానున్న రోజుల్లో మారుతుందని మండల ప్రజలు కొనియాడారు.

## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ కు ఉపాధ్యాయులు సన్మానం



**జనవరి7(జనం సాక్షి)**సారంగాపూర్ మండల కేంద్రంలో కౌట్ల బి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు బుధవారం ఉపాధ్యాయ బృందం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బల్గురి అజయ్, ఉప సర్పంచ్ ఇప్ప శ్రీకాంత్ రెడ్డి కి పాఠశాల ఉపాధ్యాయ బృందం సగర్వంగా ఆహ్వానించి వారికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ప్రధానో పాధ్యాయులు మహేందర్, నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మునిసిపల్ పరిధిలో బోగస్ ఓట్లను తొలగించాలి

### సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్



**పరకాల, జనవరి 7 (జనం సాక్షి):**పరకాల పట్టణంలో ఉన్న 22 వార్డులలో బోగస్ ఓట్లను తొలగించాలని సిపిఎం పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలోని వివిధ వార్డులో వేరువేరు గ్రామాల నుండి ఓట్లు పరకాలకు మార్చడం జరిగిందన్నారు. పట్టణంలోని వార్డుల ఓటర్ లిస్టులను వార్డుల వారిగా పరిశీలించి దొంగ ఓట్లను తొలగించాలన్నారు. ఓటు వేసే సమయంలో ఆధార్ కార్డు ఉండాలని, మరణించిన, వివాహం జరిగి వేరే ఊరికి వెళ్ళిన వారి ఓట్లు వెంటనే తొలగించాలన్నారు. వార్డులో చుట్టుపక్క గ్రామాల ఓట్లు తొలగించాలని ఎమ్మార్వోను కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు లభించిందంటే రాజ్యాంగం వల్లే సాధ్యం



**హనుమకొండ ప్రతినిధి జనవరి 7 (జనం సాక్షి)** :హనుమకొండలోని పింగళి మహిళ డిగ్రీ కళాశాలలో భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిర్వహించిన వందేమాతరం 150వ వార్షికోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సీబీసీ ఏర్పాటు చేసిన వందేమాతరం భారత రాజ్యాంగ చరిత్ర తెలియజేసే ఫోటో ఎగ్జిబిషన్ ను ఎంపీ ప్రారంభించి సందర్శించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే ఈ రోజు ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు లభించిందని, ఈ గొప్ప అవకాశాన్ని దేశానికి అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. చదువే పేదరిక నిర్మూలనకు ప్రధాన ఆయుధమని, సమాన హక్కులు అందించే శక్తి ఒక్క చదువుకే ఉందని స్పష్టం చేశారు. సోషల్ మీడియ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, తమ భవిష్యత్ తమ చేతుల్లోనే ఉందని, చదువుపైనే పూర్తి నియంత్రణ ఉండాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో చురుకుగా పాల్గొనాలని, అప్పుడే దేశభక్తి, ఐక్యత, సమానత్వ విలువలతో కూడిన సమగ్ర ప్రతిభ వికసిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి బి సి అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం

### కేటీఆర్ వ్యాఖ్యలను కండించిన జనగామ కాంగ్రెస్ పార్టీ



**జనగామ ప్రతినిధి, జనవరి 7(జనంసాక్షి):** కేటీఆర్ వ్యాఖ్యలపై జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున డీసీసీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ నిన్న జరిగిన సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, రాహుల్ గాంధీని "లీడర్ కాదు రీడర్" అని వ్యాఖ్యానించడం ఆయన రాజకీయ అవగాహన లేనితనానికి నిదర్శనమని అన్నారు. రాహుల్ గాంధీ భారతదేశ ప్రజల కష్టాలను చదివే రీడర్, దేశంలో జరుగుతున్న ఓటు చోరీని గుర్తించిన రీడర్, దేశ భవిష్యత్తును మార్చబోయే రీడర్ అని వారు స్పష్టం చేశారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి? నీకు నిజంగా రాజకీయాల గురించి ఏమైనా తెలుసా..? కొనడం?అమ్మడం తప్ప ఇంకేమైనా తెలుసా?" అంటూ తీవ్రంగా ప్రశ్నించారు లక్ష్మి నాయక్. గ్రామ స్థాయిలో సర్పంచ్ అభ్యర్థులకు ఐదు నుంచి పది లక్షల రూపాయలు ఇస్తూ ఒక్కొక్కరిని అక్రమంగా బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుంటున్నది మీ రాజకీయ సంస్కృతేనా? అని నిలదీశారు. పాలకుర్తి నుంచి మూడు సార్లు గెలిచిన మాజీ మంత్రి దయాకర్ రావు గారిని, ఒక సామాన్య కార్యకర్తలా కేటీఆర్ బండి పక్కన పరిగెత్తించి అవమానించినది మీరుకాదా ఒక మాజీ మంత్రిని అగౌరవపరిచిన ఈ ఘటన బీఆర్ఎస్ అహంకారానికి నిదర్శనమని అన్నారు.మా సీనియర్ నాయకులు కడియం శ్రీహరి గారిని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడటం అత్యంత విచిత్రంగా ఉందని, దశాబ్దాల అనుభవం ఉన్న నాయకుడిని, అనుభవం లేని వయసు రాజకీయంతో విమర్శించడం హాస్యాస్పదమని మండిపడ్డారు. జనగామకు నాయకుడిని తీసుకురావాలంటే మంచి వ్యక్తిత్వం, ప్రజల పట్ల గౌరవం ఉన్న నాయకుడిని తీసుకురావాలని పల్లా రాజేశ్వర్ రెడ్డికి సూచించారు. కేటీఆర్ లాంటి వ్యక్తిని తీసుకువచ్చి జనగామ ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని స్పష్టం చేశారు. కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చినది బీఆర్ఎస్ ప్రభుత్వమైతే, ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపే దిశగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, అహంకార రాజకీయాలకు తగిన సమయంలో తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. తుపాకీ వెంకట్ రాముడు లాంటి వ్యక్తి తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాలు చేస్తూ జనగామ జిల్లాకు నిస్సిగ్గుగా వచ్చి, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులైన రాహుల్ గాంధీ గారిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని అనరాని మాటలతో దూషించడం ఆయన రాజకీయ అహంకారానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మండిపడ్డారు. ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమతుల్యంగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపే ప్రయత్నం చేస్తున్న సమయంలో ఇలాంటి చిల్లర వ్యాఖ్యలు ప్రజలు ఎప్పటికీ స్వీకరించరని స్పష్టం చేశారు. కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ నాయకులు, నేడు ప్రజల కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కును కోల్పోయారని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి




**హనుమకొండ ప్రతినిధి జనవరి 7 (జనం సాక్షి)** :ఈనెల 18న ఖమ్మంలో జరుగు సిపిఐ జాతీయ శతవాసికోత్సవాల ముగింపు ఉత్స వాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో గోడ పత్రిక ను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని, వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిథ్యంవహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని తెలిపారుశతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.కరపత్రాలు, పోస్టర్లు,జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు. ఖమ్మం లో జనవరి 20న జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్ కు అన్ని వామపక్షాల జాతీయ నాయకులు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబి, వామపక్షాల నేతలు దీపాంకర్ భట్టాచార్య పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, ఏదునూరి వెంకట్రాజం, మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, ఎన్. అశోక్ స్టాలిన్, బాషబోయిన సంతోష్, డాక్టర్ పల్లేరు వీరస్వామి ,నాయకులు మాలోతు శంకర్ నాయక్, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, కండె నర్సయ్య, రాసమల్ల దీనా, కొట్టె వెంకటేష్, మర్రి శ్రీనివాస్, యాళ్ల సంజయ్, తిరుమల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11 నుండి 13 వరకు 470 ఉరుసు వేడుకలు

### వివరాలు వెల్లడించిన దర్గా పీఠాధిపతి నవీద్ బాబా



**వరంగల్ ఈస్ట్, జనవరి 07 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ రైల్వే గేట్ ఉరుసు హజరత్ మాషీక్ రబ్బాని దర్గాలో ఈ నెల 11 నుండి 13 వరకు ఉరుసు వేడుకలు నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి నవీద్ బాబా తెలిపారు. ఈ మేరకు దర్గాలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి నవీద్ బాబా మాట్లాడుతూ 470 సంవత్సరాలుగా ఇక్కడ ఉత్సవాలు జరుగుతున్నాయని మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్యే దేశ రాష్ట్ర జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రజలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వివిధ శాఖల ద్వారా కావలసిన సదుపాయాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 11న సందల్ గంధం మహోత్సవం 12న ఉరుసు 13న ఫతేహ కార్యక్రమాలు ఉన్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఉబేద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు బూతు పురాణాలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



**బచ్చన్నపేట జనవరి 7 ( జనం సాక్షి):**రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు బూతు పురాణాలు తగ్గించుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేట సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు మన్నే లక్ష్మి కల్పన అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజా సమస్యలపై చర్చించకుండా ఒకరిపై ఒకరు బూతులు తిట్టుకుంటూ అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ అనే హోదా మర్చిపోయి రాష్ట్ర అభివృద్ధి కోసం అధికార పార్టీ మరియు ప్రతిపక్ష పార్టీలు పని చేయాల్సింది పోయి సమయం వృధా చేస్తున్నారని అన్నారు, రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు, అదేవిధంగా ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు అన్ని రకాల పెన్షన్స్, నిరుద్యోగ సమస్య, రిటైర్ ఉద్యోగుల సమస్యలు, ప్రాజెక్టులు తదితర సమస్యలపై అధికార పార్టీ దృష్టి పెట్టాలని, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ గౌరవంగా ప్రతిపక్ష పాత్ర పోషించాలని, లేనిపక్షంలో రెండు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విద్వేషాలను రెచ్చగొడుతూ, స్వేచ్ఛను హరిస్తూ, పాలన కొనసాగిస్తుందని అన్నారు, ప్రజా సమస్యలను అమలుపరిచే విధంగా చర్చలు ఉండాలని అన్నారు, వెనిజులా అధ్యక్షుడు పై అమెరికా దాడిని ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరారు, ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నలా పురం ఎల్లయ్య, బైరగోని బలరాములు, బండ కింది బాల నారాయణ, పర్వతం నర్సింలు, అన్నబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

## సాయుధ పోలీసుల పనితీరు అభినందనీయం



### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

### సిటీ ఆర్మ్డు విభాగం తనిఖీ

**వరంగల్ బ్యూరో, జనవరి 07 (జనం సాక్షి)**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ పోలీసుల పనతీరు అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాన్ని తనిఖీ చేసారు. ఈ ఉదయం పోలీస్ పరేడ్ మైదానంకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా సాయుధ పోలీసులు నిర్వహించిన పోలీస్ పరేడ్‌ను పోలీస్ కమిషనర్ తిలకించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సిబ్బందికి అయుధాలపై వున్న పరిజ్ఞానం, వాటిని వినియోగించే పద్ధతులు, సిబ్బంది నిర్వహించే అయుధ పరేడ్, వ్యాయామం,యోగా మొదలైనవి పరిశీలించిన ఈ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బంది క్షేత్ర స్థాయిలోనే రివార్డులను ప్రకటించారు. వీటితో పాటు పోలీసు కమిషనర్ డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజబుల్, మోటార్, అయుధగారం విభాగాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిబ్బంది పనితీరును సిపి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. – ఆకట్టుకున్న రుద్రమ వుమెన్స్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ విన్యాసాలువరంగల్ పోలీస్ విభాగం ఏర్పాటయిన అనంతరం వరంగల్ కమిషనరేట్ విభాగంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలతో మొట్టమొదటి సారిగా రుద్రమ ఉమెన్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విభాగంలో పనిచేసే మహిళలు పురుషులతో సమానంగా ప్రత్యేకంగా కంమాండో తరహాలో శిక్షణ పూర్తి చేయడంతో పాటు, అన్ని దేహదారుఢ్య శిక్షణ, అయుధ శిక్షణలో ఈ రుద్రమ ఉమెన్స్ పోలీస్ స్పెషల్ ఫోర్స్ విభాగం మహిళా పోలీసుల పనితీరును పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఉమెన్ స్పెషల్ ఫోర్స్ సిబ్బంది తమ కళ్ళకు గంతలు కట్టుకోని వారికి ఇచ్చిన అయుధాలను విడదీయడంతో పాటు, తిరిగి వాటిని జోడిరచడం లాంటి విన్యాసాలను తిలకించిన పోలీస్ కమిషనర్ రుద్రమ ఉమెన స్పెషల్ పోలీస్ ఫోర్స్ సిబ్బందిని అభినందించడంతో పాటు వారికి రివార్డులను ప్రకటించారు.ఈ తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది అప్పగించిన విధులు సమర్థవంతంగా పూర్తి చేయాలని, శాఖపరంగా సిబ్బంది ఏదైన సమస్యవుంటే తన దృష్టికి తీసుకరావాలని తెలియజేసారు. ఈ తనిఖీల్లో అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్,రవి, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, ఏసిపిలు నాగయ్య, సురేంద్ర, ఆర్.ఐ స్పర్జన్ రాజ్, సతీష్,శ్రీధర్,చంద్రశేకర్‌తో పాటు ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

## డిటిఎఫ్ క్యాలండర్,డైరీ ఆవిష్కరణ

### మండల విద్యాధికారి జె.రవికుమార్

**గూడూరు,జనవరి07(జనంసాక్షి ):**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం శ్రద్ద వహించాలని మండల విద్యాధికారి జె. రవికుమార్ అన్నారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో డిటిఎఫ్ డైరీని, క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రవికుమార్,గెజిటెడ్ హెడ్మాస్టర్ సత్యనారాయణ, జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ గూడూరు గెజిటెడ్ హెడ్మాస్టర్ సుజాత,ఎస్టిఓ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎండి రఫీ,ఆడిటర్ చొక్కా రావు హాజరైనారు.ఈ సందర్భంగా డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బోడ దూప్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో మరింత శ్రద్ధ చూపాలని,పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, బకాయి ఉన్నటువంటి డిఏ లను విడుదల చేయాలని, ,మెరుగైన పిఆర్సి ని ప్రకటించి,ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ



కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ చందా,జిల్లా ఉపాధ్యక్షులు ఈసం లక్ష్మయ్య,జిల్లా కార్యదర్శి గుంటి శ్రీనివాస్,జిల్లా కౌన్సిలర్ గజ్జి మల్లయ్య,మాజి రాష్ట్రకౌన్సిలర్ హరి శంకర్,యాకయ్య , మంగీలాల్,మండల కార్యదర్శి కుమారస్వామి, రవీందం సులోచన, పుష్పలీల, మహిరున్నీసాబి ,బాలు, రమేష్,మని,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కందగట్ల గణేష్ కు వివేకానంద జాతీయ ఇన్స్పిరేషన్-2026 అవార్డు



**శాయంపేట,జనవరి 7 (జనం సాక్షి)**శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కందగట్ల గణేష్ గత మూడు దశాబ్దాలుగా ఆంగ్ల బోధనతో పాటు, పలు సామాజిక కార్యక్ర మాలు మరియు విస్తరణ ఉపన్యాసాలు చేసి ఎంతోమంది విద్యా ర్థులకు విషయ జ్ఞానంతో పాటు జీవిత పాఠాలు బోధించి ప్రేరణగా నిలిచారు. గణేష్ చేసిన ఈ సేవకు గాను తమిళనాడు రాష్ట్రంలోని ఇండియన్ ఫోరం వారు వివేకానంద నేషనల్ ఇన్స్పిరేషన్ –2026 అవార్డు ప్రకటించారు. ఈ అవార్డు తను పనిచేస్తున్న వెల్దిలోని ఆదర్శ పాఠశాల ప్రధానో పాధ్యాయులు పాలకుర్తి శ్రీధర్ ద్వారా అందుకోవడం జరిగింది. గతంలో కూడా గణేష్ అనేక అవార్డ్స్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. తనకు ఎప్పుడు బాసటగా నిలుస్తూ, ప్రోత్సహిస్తున్న ఉన్న ప్రిన్సిపాల్ కి, తన తోటి ఉపాధ్యాయులకి మరియు కుటుంబ సభ్యులకి ఈ అవార్డు ప్రధానం చేసిన సందర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి అథ్లేంటిక్స్ పోటిలో పాల్గొన్న విద్యార్థికి సన్మానం



**మహదేవపూర్ :జనవరి 7 (జనంసాక్షి )**స్థాయి రాష్ట్ర స్థాయి అథ్లేంటిక్స్ పోటిలో పాల్గొన్న డిగ్రీ కళాశాలలో బిఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి దుర్గం అభిషేక్ ను కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్. స్టోర్స్ అండ్ గేమ్స్ కన్వీనర్ డాక్టర్ పి రాజు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈనెల రెండవ తేదీన హైదరాబాద్లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పోటీలో అథ్లెటిక్స్ 10 కిలోమీటర్ల విభాగంలో కళాశాల బీఏ ప్రథమ సంవత్సర విద్యార్థి దుర్గం అభిషేక్ పాల్గొనగా కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల విద్యార్థులు విద్యలోనే గాక క్రీడల్లో వ్యాసరచనల్లో రాష్ట్రస్థాయిలో పాల్గొని కళాశాల పేరు ర్రాష్ట్ర స్థాయిలో నిలిపినందుకు విద్యార్థి అభిషేక్ ను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

## ఓటరు జాబితా సరిదిద్దాలి

### బీజేపీ పట్టణధ్యక్షురాలు దార కళ్యాణి



**బెల్లంపల్లి, జనవరి 7, (జనంసాక్షి)**బెల్లంపల్లి మున్సిపల్ ఓటరు జాబితాను సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ పట్టణధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేపీ ఉపాధ్యక్షుడు కోడి రమేష్, పట్టణధ్యక్షురాలు దార కళ్యాణి మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ అధికారులు ఎన్నికల కోసం విడుదల చేసిన ఓటర్ లిస్టు తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. ఒక వార్డులో ఉన్న వారిని ఇంకొక వార్డులో, అ వార్డు వాళ్ళని పక్క వార్డులో ఓటర్ జాబితాలో జమ చేశారన్నారు. అనేక వార్డులలో చనిపోయిన వారిని కూడా ఇప్పటివరకు తొలగించలేదని, అనేక సంవత్సరాలుగా ఇక్కడి నుంచి వలస వెళ్లిపోయిన వారిని కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, సీనియర్ నాయకుడు గంపల చంద్రమౌళి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పుల మోహన్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, పట్టణ ఉపాధ్యక్షురాలు సల్లం సుమలత, బాసబోయిన యుగేందర్, గంధం అనిల్, సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి, మాజీ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కనకం శ్రీనివాస్, ఏరోజు శ్రీనివాస్, కోదాటి కళావతి, జంగంపల్లి సాగర్, గోమాస రాజేష్, పుల్లె ప్రశాంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలు నివారించాలి



**బెల్లంపల్లి, జనవరి 7, (జనంసాక్షి)**రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి ప్రమాదాలను నివారించాలని అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఖాసీం సాహెబ్ అన్నారు. బుధవారం ఆయన రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సీఓఈ బెల్లంపల్లి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఎవరికీ అలాంటి పరిస్థితి రాకుండా ముందస్తుగా రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి సుఖమయ జీవితం గడపాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాటం వల్ల ప్రమాద తీవ్రత తగ్గించవచ్చని అన్నారు. సీట్ బెల్ట్ వాడటం వల్ల ప్రమాద సమయంలో వాహనంలోని ఎయిర్ బెలూన్ విచ్చుకొని ప్రాణాలను రక్షిస్తుందని వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహనా కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన




**పెద్దవంగర జనవరి 07(జనం సాక్షి)** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు తొర్రూర్ సబ్ డివిజనల్ డిఎస్పి కృష్ణ కిషోర్,బుధవారం మండలం లో చిన్నవంగర గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో 8, 9 ,10 ఇంటర్ తరగతి విద్యార్థులకు సైబర్ నేరాలు, ఓటిపి మోసాలు, ఆర్థిక నేరాలు, కృత్రిమ మేధ మోసాలు, ఉద్యోగ మోసాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని మొబైల్ కు దూరంగా ఉండాలని ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన కల్గి ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులలో 100 కు ఫోన్ చేయాలని సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 నంబర్ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్, ప్రిన్సిపల్ స్రవంతి,కానిస్టేబుల్ సుధాకర్, మహేందర్ ప్రిన్సిపల్ స్రవంతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అధైర్యపడద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**మల్హర్,జనవరి07(జనంసాక్షి)** మం డల పరది లోని అద్వాలా పల్లి గ్రామనికి చెందిన మందారపు పోచయ్య అనారోగ్యము తో మృతి చెందారు. ఆయన పెద్దకర్మ సంద ర్భంగా తాజా మాజీ పిఎ సిస్ చైర్మన్ ఇప్పమొండయ్య,మాజీ ఎంపీపీ మలహల్ రావు, పెద్ద తూండ్ల సర్పంచ్ బండారి నర్సింగం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ అధైర్యం చెప్పుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది అని భరోసా కల్పించారు. వారి కుటుంబానికి ఐదు వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో అద్వలా పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజు నాయక్,సీనియర్ నాయకులు శ్రీనివాస్,మహేష్,గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీర దల్ సింగ్, వార్డ్ సభ్యులు గంట వెంకటేష్, జంగ పోచయ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## సర్పంచ్ నర్సింగరావును అభినందించిన గ్రామ ప్రజలు



**బచ్చన్నపేట జనవరి 7 ( జనం సాక్షి):** రెండు రోజుల పాటు మహారాష్ట్రలోని పూణే పట్టణం లో జరగబోయే మోడల్ ఉమెన్ గ్రామపంచాయతీ కార్యక్రమానికి ఎన్నికైన రాష్ట్రంలోనే ఎనిమిది మందిలో ఒక్కరైనా బచ్చన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అల్వాల నర్సింగరావును గ్రామ ప్రజలు అభినందించారు. అనంతరం సర్పంచ్ నరసింహ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అరుదైన గౌరవం దక్కిన నాకు అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి రాష్ట్ర యువ నాయకులు ప్రశాంత్ రెడ్డికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు

## దేశం కోసం ,రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్రా కాంగ్రెస్ నాయకులది



**జనగామ ప్రతినిధి, జనవరి 7(జనంసాక్షి):** నిన్నటి రోజున జనగామ కు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగాఈరోజు జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక విజయ ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందనీ అన్నారు. ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ.... దేశం కోసం ,ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన శ్రీమతి ఇందిరాగాంధీ ,రాజీవ్ గాంధీ గార్ల సహకారంతో ఈరోజు దేశం ఇంత అభివృద్ధి చెందింది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అంటే కేవలం కాంగ్రెస్ పార్టీ దయ వల్ల అందులో సోనియా గాంధీ గారి చొరవతో అని మర్చిపోయిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది యువకులు అమరులు అయిన వారి పునాదుల పైన పదవులు అనుభవించి, పదవులు పొందింది మీరు కాదా అని హెచ్చరించారు. ?? కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తేనే మీ నాయన మరియు మీరు ముఖ్యమంత్రి ,మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. త్యాగాల కుటుంబం త్యాగాల పార్టీ అంటే కేవలం కాంగ్రెస్ పార్టీ అని మర్చిపోవద్దు అని అన్నారు. ప్రజా పాలన వచ్చినంక రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుక పోతుంది మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాదా అని వీఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలని అని అన్నారు. గత 10 సంవత్సరాలలో మీరు అధికారంలో ఉన్నప్పుడు దళిత ముఖ్యమంత్రి అన్నారు ! దళితులకు మూడెకరాలని అన్నారు !! ఇంకా అనేక సందర్భాలలో అనేక హామీలు ఇచ్చి విఫలమైంది మీరు కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పేద విద్యార్థులకు దుప్పట్లు, గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ



**నూగూర్ వెంకటాపురం జనవరి 7(జనం సాక్షి):**-ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ, ఖమ్మం వారు వెంకటాపురం మండలంలోని జిల్లా కాలనీ ,టేకులబోరు, మంగవాయి, ముక్కునురుపాలెం, రామచంద్రపురం, మొర్రవానిగూడెం, ఆలూబక, బర్రెబొంద , ఎదిర గ్రామాలలోనీ జి యస్ యస్ చైల్డ్ కేర్ సెంటర్ నీ 800 మంది నీరు పెద విద్యార్థిని విద్యార్థులకు, దుప్పట్లు, గిఫ్ట్ ప్యాకెట్లు , ఆట బొమ్మలనుమొ ర్రవానిగూడెం జి యస్ యస్ చైల్డ్ కేర్ సెంటర్ లో పాఠశాల ఉపాధ్యాయులు దీలిప్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని . గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను పిల్లల తల్లి తండ్రులు అభినందించారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో పిల్లలకు ఫ్రీగా ట్యూషన్ చెప్పడం పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాట వేయడానికి గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సహకారానికికృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. పల్లె ప్రాంతాల్లో పేద విద్యార్థుల పట్ల ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ మారినేని జాకబ్ ని ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణారెడ్డి, రాము, సతీష్, చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం రాజేష్, సొలోమోన్, జయరాజు, రామ్మూర్తి, యోసేపు, బాబు, సుధాకర్ , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్ది మేడారంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు

**నల్లబెల్లి, జనవరి 07(జనంసాక్షి):** మండలంలోని నాగరాజు పల్లె గ్రామ శివారు మద్ది మేడారంలో అభివృద్ధి పనులు కొనసా గుతు న్నాయి. భక్తుల సౌకర్యార్థం మద్ది మేడారంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డిఈ దేవేందర్ ఆధ్వర్యంలో సానిటేషన్ పనులకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎరుకల లలిత రఘునా మాట్లాడుతూ ఈనెల 28, 29, 30వ తేదీలలో జరిగే మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను కల్పిస్తామన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్ర మంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, ఏఈ ప్రభావతి, పూజారి దురిశెట్టి నాగరాజు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్, మామి ండ్ల వీరయ్యపల్లె సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ బైరి శోభన, పంచాయతీ కార్యదర్శి విష్ణు, నాయకులు చరణ్ సింగ్, కట్టయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్

**నూగూర్ వెంకటాపురం జనవరి 7(జనం సాక్షి):**-వెంకటాపురం మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించి ఎల్టిఆర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ హర్షం వ్యక్తం చేశారు.బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం ఆవరణలో జిఎస్పి కార్యకర్తల సమావేశంలో మండల నాయకులు పర్శిక అనిల్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ హాజరై మాట్లాడుతూ..వెంకటాపురం మండలం కేంద్రంలో 1/70 ఎల్టిఆర్ ఉల్లంఘన చేస్తూ గిరిజనేతరులు వెంకటాపురం (జెడ్) లో ఉన్న గ్రామ కంఠం భూమిని క్రయవిక్రయాలు చేస్తున్నారని,సోమవారం గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది.ఆ ప్రకటనకు జిల్లా కలెక్టర్ స్పందించి రెవిన్యూ శాఖకు ఆదేశాలు జారి చేయడం జరిగింది ఇందుకుగాను ఓల్డ్ వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదే శాలు మండల రెవెన్యూ అధికారి పంచాయతీ అధికారులు పాటిం చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం ప్రవీణ్, సాగర్, దిలీప్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# విగామలో టీవీ వైద్య శిబిరం



**సందర్శించిన జిల్లా క్షయ వ్యాధి అధికారి సుధాకర్ నాయక్**

**భీమిని జనవరి 7 జనం సాక్షి** భీమిని మండలంలోని వీగామ గ్రామంలో బుధవారం టిబి ముక్త్ అభయాన్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ వైద్య శిబిరాన్ని జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి సుధాకర్ నాయక్ సందర్శించారు శిబిరాన్ని సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీబీముక్తభారత్ అభియాన్ లో భాగంగా ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ఈ వ్యాధిని గుర్తించాలంటే దగ్గు తినడం లాంటి వచ్చినప్పుడు వెంటనే ప్రభుత్వాసుపత్రిని సందర్శించి వైద్యుని సలహాలు తీసుకొని తెమ్మడను పరీక్షించుకోవాలని సూచించారు ప్రాథమిక దశలోని గుర్తిస్తే వ్యాధిని తొందరగా నివారించవచ్చని భీమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి వైద్యుని సలహా మేరకు వైద్య పరీక్షలు చేయించుకొని తగిన మంత్రులు వాడుకోవడం వల్ల వ్యాధిని వెంటనే నివారించవచ్చని సూచించారు ఈ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగితే ప్రభుత్వం పౌష్టికాహారం కోసం వెయ్యి రూపాయలు బట్టి కింద అందిస్తుందని దీని సద్వినియోగం చేసుకొని వ్యాధి తీవ్రంగా కాకుండా కాపాడుకోవాలని సూచిం చారుక్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు, ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే చొప్పున పోషణ భత్యాన్ని వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే తెమడ పరీక్ష కోసం 22 మందికి, ఎక్స్ రే అవసరం ఉన్నవారికి 104మందికి దగ్గరలోకి పోర్టబుల్ ఎక్స్ రే యంత్రం ద్వారా ఎక్స్ రే తీయడం జరిగిందినీ ఈ శిబిరంలో గ్రామ సర్పంచి సత్యనారాయణ, ఉప సర్పంచి రవీందర్, పంచాయతీ సెక్రటరీ బాలు, వైద్యాధికారి అనిల్ కుమార్ ఎంఎల్ హెచ్పిలు పరిమల,అనుష, డివిజన్ క్షయవ్యాధి సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ జలపతి, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్,హెల్త్ అసిస్టెంట్ ఉమా శంకర్ ఏఎన్ఎంలు లు రాధ, సుగుణ, ఈశ్వరి,శ్రీవాణి సంతోషమ్మ,హేమలత ఎక్స్రే టెక్నీషియన్ అజయ్,ఆశ కార్యకర్తలు రాజ్యలక్ష్మి,రమాదేవి, బాగ్యలక్ష్మి,వసునీధర తదితరులు శిబిరంలో పాల్గొన్నారు

# బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

**బెల్లంపల్లి, జనవరి 7, (జనంసాక్షి)**బీసీ సబ్ ప్లాన్ అమలు చేసి, చట్టబద్ధత కల్పించాలని టీఆర్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంటెంకి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల తహసీల్దార్ పిప్పరి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఆర్థిక సంవత్సరం నుండే జనాభా ప్రతిపాదికన బీసీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలని, దానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పుడే బీసీలకు న్యాయం జరిగి, విద్యా, ఆర్థిక, సామాజిక రంగాల్లో బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీసీలకు బడ్జెట్ కేటాయింపులు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న బీసీలకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం ధోరణి అవలంబిస్తున్నాయని ఆరోపించారు. జనాభా ప్రకారం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణన నివేదికను వెంటనే ప్రజల ముందుకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కుల గణన నివేదికను దాచిపెట్టడం ద్వారా బీసీల హక్కులను కాలరాస్తున్నారని, ఇది తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం



చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుజనుల రాజ్యాధికారమే బీసీల సమస్యలకు శాశ్వత పరిష్కారమని, ప్రజాస్వామ్య పోరాటాల ద్వారా తమ హక్కులు సాధించుకునేంత వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటంఆగదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల అధ్యక్షుడు తాళ్ల మహేష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# శీర్ష సర్పంచ్‌కు పూర్వ విద్యార్థుల సన్మానం



**కౌటాల డిసెంబర్ 07 (జనం సాక్షి)**ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ విజయంతో 20సంవత్సరాల క్రితం పాఠశాలలో చదువు కున్న స్నేహితులు ఒకే చోట కలుసుకున్న సందర్భం మరిచిపోలేది .కోమరం భీం జిల్లా కౌటాల మండలం లోని శీర్ష గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా గాండ్ల మల్లేష్ విజయం సాధించడంతో 2003-04సంవత్సర 10వ తరగతి బ్యాచ్ కు సంబంధించిన తోటి మిత్రులు బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలోకలిసి చదువుకున్న సహచార మిత్రులు ఈ సందర్భంలో మల్లేష్ ను ఒక కార్యక్రమం నిర్వహించి పూల మాల తో సన్మానించారు. మా బ్యాచ్ కు సంబంధించిన మల్లేష్ ఈరోజు సర్పంచ్ గా విజయం సాధించడం గర్వకారణం గా ఉందని మిత్రులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ ఇలాంటి రోజు నా జీవితంలో మరిచిపోలేనిది. సర్పంచ్ పదవితో అందరూ ఒకే చోట కలుసుకోవడం చాల సంతోషం గా ఉంది. పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకునే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్ననని, పాఠశాల రోజుల్లోనే మొదలైన స్నేహ బంధం ఇప్పటికీ కలిసే ఉండటం గర్వకారణంగా ఉందని, ఈ కార్యక్రమం రాబోయే రోజుల్లో మరింత బాధ్యత పెంచిందని అని అన్నారు. ఈ సంఘటన గ్రామంలో ఉత్సవ వాతావరణాన్ని సృష్టించింది.

# ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ నేత కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట జనవరి 7 ( జనం సాక్షి):** ఆరోగ్య ప్రదాత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరిని ఆయన క్యాంప్ ఆఫీసులో కలిన మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన సామాజికవేత్త. గ్రామ ఆపద్బాం ధవుడు. బి ఆర్ ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్. బచ్చన్నపేట మండలంలోని కోన్నే గ్రామంలో శ్రీ మినలాపురం హనుమంతరావు పంతులుచే జరిగే శ్రీ రుద్ర సహిత శత చండీయాగ మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి రావలసిందిగా ఎమ్మెల్యేను కోరడం జరిగిందని ఈ కార్యక్రమం ఈనెల 10వ తేదీన జరుగును కాబట్టి పూర్ణాహుతి ఆశీర్వచనం మరియు అన్నదాన కార్యక్రమానికి హాజరవుతానని ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లసిద్ధి రాములు పాల్గొన్నారు

# నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలి



**చిట్యాల, జనవరి 07( జనం సాక్షి):** మండల కేంద్రంలోని గ్రంథాలయానికి నూతన నిర్మాణా నికి నిధులు మంజూరు చేయించాలని, గ్రంథాలయ జిల్లా చైర్మన్ కోట రాజబాబుకు గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, నాలుగో వార్డ్ మెంబర్ తౌటం నవీన్ వినతిపత్రం అందజేశారు. ఇవాళ జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని చైర్మన్ హరిబాబు పరిశీలించారు. దీంతో గ్రామపంచాయతీ పాలకవర్గం చైర్మన్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్ప ర్సన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ నాయకులు దొడ్డి కిష్టయ్య,పంచాయతీ కార్యదర్శి రవికుమార్, చిట్యాల గ్రంథాలయ ఇన్చార్జి గంగాధరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా వైద్య ధికారి మధుసూదన్



**మల్హర్, జనవరి 07(జనంసాక్షి)**మండల కేంద్రం పరిధిలో గల అన్సన్ పల్లి గ్రామం లోని పల్లె దవాఖాన ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ మధుసూ దన్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలి అని అన్నారు. రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పల్లె దవాఖాన కు సంబంధించిన అటెండ్స్ మరియు పల్లె దవాఖాన కు సంబంధించిన స్టేట్ మరియు ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం కి సంబంధించిన వాటి గురించి, ఇమ్యూనిజేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.సందీప్, డిడిఎం మధుబాబు తో పాటు పల్లెదవాఖాన డాక్టర్ కె ప్రత్యూష తో పాటు ఏఎన్ఎం మరియు ఆశలు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ గురిఅయితే 1930 ఉపయోగించాలి




**సారంగాపూర్,జనవరి7(జనం సాక్షి)** నిర్మల్ జిల్లా ఎస్పీ డా,జానకీ షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలం జెవులీ గ్రామంలో పోలీస్ శాఖ వారు సైబర్ క్రైమ్ పై బుదవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పట్ల అందరూ అవగాహన కల్గి ఉండాలి. ఎవరికి కూడా ఓటిపి పాస్వర్డు తెలుపరాదని,మన ఫోన్ కి వచ్చే అనుమానిత లింకులు, మెసేజ్ లు ఓపెన్ చేయకూడదు అని తెలిపారు. సైబర్ నేరానికి గురైనపుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని సూచించడం జరిగింది. మరియు రోడ్డు భద్రత నియమాల పైన చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ప్రణీత్ రెడ్డి, లింగరం, శ్రీలత, అనసూయ స్థానిక సర్పంచ్ కొమ్ము సురేందర్ ఉప సర్పంచ్ కుమ్మరి శంకర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్ వెంకటస్వామి ని ఎస్ ఐ ప్రవీణ్‌ని కలిసిన నూతన సర్పంచులు



**పర్వతగిరి జనవరి 07 : (జనం సాక్షి)**పర్వతగిరి మండల కేంద్రం లోని తహాశీల్దార్ కార్యక్రమ ములో తహాశీల్దార్ వెంకటస్వామి ని, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ ప్రవీణ్ ని మరియు కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శలువతో సత్కరిచిన గుగులోత్ తండా, మాల్యా తండా గ్రామాల నూతన సర్పంచ్‌లు గుగులోత్ గమ్మి, భుక్య మంజుల ఇ కార్యక్రమములో ఆయ గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను మూసివేయాలి



**తొర్రూరు , జనవరి 7 (జనం సాక్షి)** : బెల్ట్ షాపులను మూసివేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సోమారం గ్రామస్తులు కోరారు.బెల్ట్ షాపులు మూసివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలంలోని సోమారం గ్రామంలో నిరసన తెలిపారు.అనంతరం గ్రామస్తులు సర్పంచ్ కొమురవెల్లి లింగమూర్తి కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా రెండు షాపులు కొనసాగుతున్నాయని, ఆ బెల్ట్ షాపుల్లో మద్యం తాగిన స్థానికులు అనారోగ్యం పాడిన పడుతున్నారని తెలిపారు. గ్రామంలోని కిరాణా దుకాణాల్లో తెల్లవారుజాము నుంచే బహిరంగంగానే మద్యాన్ని విక్రయిస్తున్నారని, ఎక్సైజ్‌తో పాటు పోలీసులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. బెల్టు షాపుల్లో రూ.20 నుంచి రూ.50 వరకు మద్యంపై అధికంగా వసూలు చేస్తున్నారని, లైసెన్స్‌డ్ మద్యం దుకాణాల ద్వారా 40 శాతం మేర విక్రయాలు జరుగుతుండగా.. బెల్టు షాపుల ద్వారా 60 శాతం మేర జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే బెల్ట్ షాపులను మూసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, గ్రామస్తులు పనికర రాజు, సంతోష్ కుమార్, శ్యామ్, రాజేష్, రామకృష్ణ, రాజేశ్వర్, నవీన్ కుమార్, మార్క సాయి కిరణ్, నలమాస రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

## మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్





**మరిపెడ జనవరి 07 (జనంసాక్షి)**ప్రతి ఒక్క వాహన దారులు రోడ్డు భద్రాతా నియమాలను పాటించాలని అన్నారు మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్.మరిపెడ మండల కేంద్రాంలో లైసెన్స్, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకొని వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు .వాహనాలను నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటించా లని సీఐ సూచించారు..రోడ్డు ప్రమాదల నివారణ చర్యలు తొర్రూర్ డిఎస్పి ఆదేశాల మేరకుతొర్రూర్ డిఎస్పి ఆదేశాల మేరకురోడ్డు ప్రమాదల నివారణ చర్యలలో భాగంగా, ఎన్.హెచ్.365 రోడ్ లో బుర్హనపురం శివారులో ఆక్సిడెంట్ లు ఎక్కువ అవుతున్న రోడ్ ను పరిశీలించి రోడ్ సేఫ్టీ కొరకు తగిన చూచనలు చేసి, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులతో మాట్లాడి మూల మలుపుల వద్ద సిగ్నల్ బోర్డు లు, స్పీడ్ కంట్రోల్ కోరారు చర్యలు చేపట్టాలి తగు సూచనలు చేసారు. అలాగే మూల మలుపుల జేసీబీ సహాయం తో తొలగించడం జరిగింది. ఈకార్యక్రమం లో మరిపెడ సీఐ రాజకుమార్ , ఎస్. ఐ. వీరభద్రరావు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఓనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



**బెల్లంపల్లి, జనవరి 7, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల ట్రాక్టర్ ఓనర్స్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా తోట మధు, ఉపాధ్యక్షునిగా బిరుదు ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ట్రాక్టర్ ఓనర్స్ అసోసి యేషన్ నూతన కార్యవర్గాన్ని నూతన సర్పంచ్ ఎండీ ఇబ్రహీం శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ ఇబ్రహీం మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ట్రాక్టర్ యజమానుల, డ్రైవర్ల, వర్కర్ల అభివృద్ధికి పాటు పడాలని, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకొని అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

# స్కూళ్లకు ఫర్నీచర్ అందించడం అభినందనీయం

## రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ సేవలు ఆదర్శనీయం

## జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**స్కూళ్లకు ఫర్నీచర్ అందించడం అభినందనీయమని, రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ సేవలు ఆదర్శనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ అన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన ఫర్నిచర్ ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల హెచ్‌ఎం అనిత అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పాటు అందించడం గొప్ప విషయమన్నారు. ఇప్పటికే వివిధ పాఠశాలల్లో డ్యూయల్ డెస్క్ బెంచీలు, సైన్స్ లాబరేటరీ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, ఫర్నిచర్ అందించి ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి కృషి చేస్తూ పరోక్షంగా విద్యార్థుల ప్రగతికి సహకారం అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవల అభినందనీయమని, వారి సేవలు మరిన్ని పాఠశాలలకు విస్తరించాలని దానికి సంబంధించిన పరిపాలన అనుమతులు ఇవ్వడంలో సహకారం అందిస్తానని ఆయన అన్నారు. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ రిసోర్స్ మొబిలైజేషన్ డైరెక్టర్ లీల సుజిత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరగాలంటే అది కేవలం విద్య ద్వారానే సాధ్యమని, కాబట్టి ఎంపిక చేసిన పాఠశాలలో విద్యార్థుల ప్రగతికి తోడ్పడే విధంగా తాము గొర్లవీడు ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ అందించామని, భవిష్యత్తులో దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వస్తున్న విద్యార్థుల కోసం సైకిళ్లు అందజేస్తామని తెలియజేస్తూ, రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని తద్వారా కుటుంబానికి మంచి పేరు తేవాలని అలాగే చదువుకున్న పాఠశాలకు, తమ చుట్టూ ఉన్న సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ భాస్కర్, సర్పంచ్ లావణ్య, ఏఎమ్ఓ పింగిలి విజయపాల్ రెడ్డి, సీఎంఓ రమేష్, ఆర్డిటి రీజినల్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, రుచి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సుభాకర్ రెడ్డి, వంశీ, కుమారస్వామి, శంకర్రావు, వాసుదేవ్, నవనీత్ మాలతి , రియాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలను ఆదరించాలి



**తొర్రూరు, జనవరి 7 ( జనం సాక్షి):** ఏ కారణం చేతనైనా అనాథలైన పేద, దిక్కులేని,బంధువుల ఆదరణలేని బాలబాలికల పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ సానుభూతితో ఉండి, పెద్ద మనస్సుతో తమ తమ శక్తి మేరకు వారిని ఆదరించాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ యుద్ధ అనాథ బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సెయింట్ పాల్ స్కూల్ లోని స్నేహా నివాస్ అనాథాశ్రమంలోని పిల్లలకు నిత్యావసర వస్తువులను అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ఆయన అందించారు.అనంతరం కుమారస్వామి,ఎనమాల రాకేష్ లు సంయుక్తంగా మాట్లాడుతూ సమాజంలో తమ చుట్టూ ఇంత మంది ప్రజాబంధువులు ఉండగా ఎవ్వరూ అనాథలు కాదని, ఆ ప్రజా బంధువులు,సమాజం ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేసినప్పుడే పిల్లలు అనాథలవుతారని అన్నారు. మన సమాజంలో అనుమాండ్ల తిరుపతిరెడ్డి లాంటి ఎంతో మందిలో ఇంకా దాతృత్వభావన, సేవా సహకార గుణం, సానుకూల దృక్పథం, త్యాగ గుణం, మానవత్వం లాంటి గొప్ప గుణాలు మిగిలే ఉండగా పిల్లలకు అలాంటి పరిస్థితి ఏర్పడదని అన్నారు.దేశ వ్యాప్తంగా ఎక్కడైనా అనాథ పిల్లలను ఎవరైనా గుర్తిస్తే, వారిని చేరదీసి చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి సెల్ ఫోన్ నంబర్ 9441634761 కు తెలియజేస్తే వారికి తగిన పోషణ, కావలసిన రక్షణ, ఆరోగ్య, విద్యా, భద్రత, తదితర సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలను అనాథలుగా చేసే హక్కు చట్ట ప్రకారం ఎవ్వరికీ లేదని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని, ఇలాంటి సంస్కృతిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవ్వరూ ప్రోత్సహించరాదని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ అమర్, స్నేహా నివాస్ పిల్లలు, అనాథాశ్రమం సూపర్వైజర్ సిస్టర్ జెన్నీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, ప్రవీణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మంగపేట జనవరి 07(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాద గిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన స్వయంభువు క్షేత్రం మల్లూరు హేమా చల లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం. ఈనెల 15 తేదీన నిర్వహించే లక్ష్మీనరసింహస్వామి అమ్మవార్ల వరపూజ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లను ముఖ్య అతిథులుగా హాజర అవ్వాలని ఆలయ కార్యని ర్వాహణాధికారి రేవెల్లి మహేష్ కోరారు. అనంతరం ఆలయ ఈఓ మంత్రి సీతక్క చేతులు మీదుగా స్వామి వారి వరపూజ మహోత్సవ కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలయ సిబ్బంది అజయ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆరవ రాష్ట్ర లెవల్ గేమ్స్‌లో ప్రదర్శన చాటిన విద్యార్థులు

**గూడూరు, జనవరి07(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో ఆరవ రాష్ట్ర లెవెల్ 3రోజుల పాటు జనవరి మాసం ఏటూరునాగరంలో జరిగే గేమ్స్, స్పోర్ట్స్ మీట్ కు ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క,ఐటిడిఏ(పిఓ)ఐఏఎస్ చిత్ర మిశ్రా హాజరై గేమ్స్ ను ఘనంగా ప్రారంభించారు.ప్రారంభానికి ముందు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చెర్ల గ్రామంలోని బేతంచెర్ల జిపిఎస్ పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొని వారి ప్రదర్శనను చాటారు.ఈకార్యక్రమానికి అధికారులు డిడి జనార్ధన్,డిసిజిఓ పెనక సుగుణ, మహబూబాద్ జిల్లా డిడి గుగులోత్ దేశిరామ్ నాయక్, ఏసీఎంవో బి.రాములు,డిటిడిఓ భాస్కర్,జనగామ జిల్లా ఏసీఎంఓ ఇరుప సారయ్య దొర,ఈ మూడు రోజుల పాటు జరిగే గేమ్స్ కు విచ్చేసినారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు కభాక ఆదినారాయణ,పెనక ప్రభాకర్, సిద్ధబోయిన సంజీవ,మంకిడి సుధాకర్,మంకిడి స్వామి,సోడే సాంబశివరావు,ఏ.వెంకటేశ్వర్లు జిపిఎస్ బేతంచెర్ల ప్రధానోపా ధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న, విద్యార్థులు,పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణపూర్, డిసెంబర్ 07(జనంసాక్షి):** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బుధవారం ప్రారంభించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల అవసరాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. రామకృష్ణపూర్ పట్టణంలోని ఆర్కేవన్ఏ ప్రాంతంలో 15 లక్షల రూపాయల 15వ ఫైనాన్స్ నిధులతో చేపడుతున్న క్రిస్టియన్ శ్మశాన వాటిక నిర్మాణ పనులకు మంత్రి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం స్మశాన వాటికలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి తెలిపారు. అదేవిధంగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 10వ వార్డుల ప్రజల సౌకర్యార్థం అమ్మ గార్డెన్ ఏరియాలోని ఆర్ ఆర్ నగర్ ప్రాంతంలో సుమారు 50 లక్షల రూపాయల పట్టణ ప్రగతి, 15వ ఫైనాన్స్ నిధులతో చేపట్టనున్న హిందూ శ్మశాన వాటికకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. మున్సిపాలిటీ



అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయానికి సుమారు 40 లక్షల రూపాయల పట్టణ ప్రగతి, 15వ ఫైనాన్స్ నిధులతో కొనుగోలు చేసిన నూతన టవర్ వ్యాగన్ వాహనాన్ని రామకృష్ణపూర్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో మంత్రి ప్రారంభించారు. ఈ వాహనం మున్సిపాలిటీ పరిధిలో ఎలక్ట్రిసిటీ తదితర సేవలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇక రామకృష్ణపూర్ పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న స్వర్గీయ కాకా వెంకటస్వామి మెమోరియల్ టి20 ప్రీమియర్ లీగ్లో భాగంగా ఖమ్మంఉహైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని అందించడంతో పాటు యువతలో క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మహిళల క్రికెట్ మ్యాచ్‌లను కూడా నిర్వహించే ఆలోచన ఉందని తెలిపారు. ఈ నెల 17న హైదరాబాద్‌లో ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పి. రఘునాథరెడ్డి, ఎమ్మార్వో సతీష్ కుమార్, పుర కమిషనర్ గద్దె రాజు, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ, గోపతి భానేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, క్రిస్టియన్ పాస్టర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద దేవి, రాహుల్, షేక్ రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్లు పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### మేడారంలో జరుగుతున్న అభివృద్ధి, సౌకర్యాల పనుల్లో వేగం పెంచాలి

ఏర్పాటు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు ముక్కులు చెల్లించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా దర్శనాలు కల్పించాలని, ప్రతి పనిని గడువులోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని,ప్రతి శాఖ బాధ్యతగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా అధికారులు ముందుకు సాగాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల వ్యాసరచన పోటీలు

**చెన్నారావుపేట, జనవరి 7 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎంఆర్ సి కార్యాలయంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని రోడ్డు ప్రమాదాలను తగ్గించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ రోడ్డు భద్రత ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ వ్యాస రచన పోటీలలో ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రథమ స్థానంలో సి.హెచ్. ద్రాక్షయణి హైస్కూల్ ఉప్పరపల్లి, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రథమ స్థానం, నైనిక సిద్ధార్థ గురుకుల హైస్కూల్ విద్యార్థులు నిలిచినట్లు తెలిపారు. వీరు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, యాకూబ్, యశోద, ఎంఆర్ సి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుక్క దాడిలో గాయపడ్డ చిన్నారికి పరామర్శ

**చెన్నారావుపేట, జనవరి 7 (జనంసాక్షి):** కుక్క దాడిలో గాయపడ్డ చిన్నారిని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ బుధవారం పరామర్శించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామం కొత్తపల్లెకు చెందిన సయ్యద్ కరీం చిన్న కూతురు యాకూబీ అనే చిన్నారిపై గత కొద్దిరోజుల క్రితం కుక్క దాడి చేయడంతో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. విషయం తెలుసుకున్న ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో వెళ్లి చిన్నారిని పరామర్శించారు. అలాగే రూ. 4 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార రంజిత్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, వార్డు సభ్యురాలు ఊరుగొండ సునీత వెంకన్న, అయిత రామ్మోహన్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, వార్డు సభ్యులు దయ్యాల రాజు, సింగర



బోయిన కుమారస్వామి, అర్ష సునీత, గుండెబోయిన రమేష్, సింగర బోయిన రాజు, మేకల కుమారస్వామి, మంద శ్రావణ్, షేక్ ఇమామ్, నార్లాపురం రాజు, ఊరుగొండ రాజు, సంపత్, కుక్కల సాంబయ్య, మార్కండేయ, మిలుకూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడదూడలు పుట్టే వీర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ...**

**చెన్నారావుపేట, జనవరి 7 (జనం సాక్షి) :** పశువుల పెంపకం దారులు తమ పశువులకు ఆడ దూడలు పుట్టే వీర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కోనాపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సర్టేడ్ సెమెన్ అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని తమ పశువులకు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట పశు



వైద్యాధికారి మంజీలాల్, గ్రామ ఉపసర్పంచ్ మండల నరసింహారాములు, వి ఎల్ ఓ మల్లారెడ్డి, గోపాలమిత్ర సూపర్వైజర్ జహంగీర్, గోపాలమిత్రలు ప్రసాద్, రమేష్, లక్ష్మనారాయణ, మధుకర్, రాజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపీ కడియం కావ్యని కలిసిన తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి

**తొర్రూరు, జనవరి 7 (జనం సాక్షి) :** పాలకుర్తి నియోజకవర్గం లోని పలు సమస్యల పైన, పార్టీలోని పరిణామాలపైన , త్వరలో జరగబోయే తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల వ్యూహాలపై ఎంపీ కడియం కావ్య తో చర్చలు జరిపారు. తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిరాల హరిప్రసాద్, రామసహాయం కిషోర్ రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.





# శీర్ష సర్పంచ్‌కు పూర్వ విద్యార్థుల సన్మానం

**కౌటాల జనవరి 07 (జనంసాక్షి) :** ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ విజయంతో 20సంవత్సరాల క్రితం పాఠశాలలో చదువు కున్న స్నేహితులు ఒకే చోట కలుసుకున్న సందర్భం మరిచిపోలేది.కోమరం భీం జిల్లా కౌటాల మండలం లోని శీర్ష గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా గాండ్ల మల్లేష్ విజయం సాధించడంతో 2003-04సంవత్సర 10వ తరగతి బ్యాచ్ కు సంబంధించిన తోటి మిత్రులు బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలోకలిసి చదువుకున్న సహచార మిత్రులు ఈ సందర్భంలో మల్లేష్ ను ఒక కార్యక్రమం నిర్వహించి పూల మాల తో సన్మానించారు.మా బ్యాచ్ కు సంబంధించిన మల్లేష్ ఈరోజు సర్పంచ్ గా విజయం సాధించడం గర్వకారణం గా ఉందని మిత్రులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ ఇలాంటి రోజు నా జీవితంలో మరిచిపోలేనిది. సర్పంచ్ పదవితో అందరూ ఒకే చోట కలుసుకోవడం చాల సంతోషం గా ఉంది. పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకునే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్ననని, పాఠశాల రోజుల్లోనే మొదలైన స్నేహ బంధం ఇప్పటికీ కలిసే ఉండటం గర్వకారణంగా ఉందని, ఈ కార్యక్రమం రాబోయే రోజుల్లో మరింత బాధ్యత పెంచిందని అని అన్నారు.

# గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన



**భైంసా జనవరి 07 (జనంసాక్షి) :** తానూర్ మండలం భోసి గ్రామం లోని ఉన్నత పాఠశాలలో బుధువారం తానూర్ ఎస్సై ఎస్ఐ జుబేర్ విద్యార్థులుకి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహనా కల్పించారు. ఈ వయసులో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అపరిచితులను నమ్మొద్దని, ఏదైనా అనుమానస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, సంజయ్ రావు సుధాకర్ గంగాధర్ రాంచందర్ దుర్పత్ రెడ్డి శ్రీదేవి సంగీత నీల నవీన్ కుమార్ రవి తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రథమ్ సంస్థ , ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా

**తొర్రూరు/ నెల్లికుదురు ,జనవరి 7 (జనం సాక్షి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు నందు జనవరి 9 వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రథమ్ సంస్థ , ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ చదువుకున్న వాళ్లు లేదా ఫెయిల్ ఐనటువంటి యువతీ, యువకుల కోసం జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి, ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు అన్నారు. యువతకు తామే శిక్షణ ఇచ్చి జాబు లోకి చేర్చుకోవడం జరుగుతుందని అన్నారు. కావున విద్యార్థులు అందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని, వచ్చేటప్పుడు విద్యార్థులు రెజ్యూమ్ , ఐడి ప్రూఫ్ లు తీసుకోనిరావాలని అన్నారు. మరిన్ని వివరాలకు 9063484855, 9704007721 9958525990 లకు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లడే మహేందర్, శ్రీనివాస్, యాకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గుడియమ్మ గుడికి మహర్దశ...

- **ఎన్నో సంవత్సరాల నిరీక్షణ తర్వాత మొదలైన పనులు...**

**ములుగు/వెంకటాపూర్,జనవరి07(జనం సాక్షి) :** మండల కేంద్రంలో గల గుడియమ్మ గుడికి మహర్దశ కలిగింది.ఎన్నాళ్లుగా వర్షాలకు, ఎండలకు తడుస్తూ నిర్లక్ష్యానికి గురైన ఆలయానికి ఎట్టకేలకు శాశ్వత నిర్మాణం చేపట్టారు.బుధవారం గుడి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఇన్నాళ్లుగా సరైన భవనం లేక గుడియమ్మ ఆలయం దయనీయ స్థితిలో ఉండేది. వర్షాకాలంలో నీరు గుడి ఎదురుగా ఉన్న కాలువలో చేరడం,వేసవిలో ఎండ వేడి కారణంగా భక్తులు పూజలు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు.ప్రస్తుతం నేడు ప్రారంభమైన నిర్మాణ పనుల్లో పలు సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. పనులు పూర్తయిన అనంతరం భక్తులకు మరింత



సౌకర్యవంతమైన వాతావరణంలో దర్శనం కల్పించనున్నారు.గుడి నిర్మాణం ప్రారంభం కావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి చెందాలని భక్తులు ఆకాంక్షస్తున్నారు.నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు చేన్నోజు శ్రీను ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి,ఉప సర్పంచ్ రాజు, వార్డ్ నెంబర్లు నల్ల కోటి,సునీల్, శ్రావణ్,కోటి, సీనియర్ నాయకులు రాజ్ రెడ్డి,జాకీర్, కురెల్లి సాంబయ్య,బుస గణేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఇరువైపులా ముళ్ళ పొదలను తొలగించిన సర్పంచ్



**నెక్కొండ డిసెంబర్ 7( జనం సాక్షి) :** నెక్కొండ మండల కేంద్రంలోని నెక్కొండ తండా గ్రామ పంచాయతీ పరిధిలో 12 13 తేదీలలో దుర్గమ్మ గుడి పండుగ ఉన్నందున నెక్కొండ తండా ఎస్సారెస్పీ కెనాల్ భూక్యా సామ్య ఇంటి నుండి కేసముద్రం మెయిన్ రోడ్డు వరకు రోడ్డు ఇరువైపులా జెసిబి సహాయంతో చెట్లను తొలగిస్తున్న నెక్కొండ తండ సర్పంచ్ బానోతు రవికుమార్ ఉప సర్పంచ్ బోడల లక్పతి తొలిగించారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**స్టేషన్ ఘన్ పూర్,జనవరి 07 ( జనం సాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో ముదిరాజ్ సంఘనాయకుడు నారాబోయిన మల్లేష్ (మత్స్య సొసైటీ డైరెక్టర్) మృతి చెందడం జరిగింది. విష యం తెలు సుకున్న కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మరపాక కవిత–మనోహర్ బుధవారం పార్థివదే హానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి 5 వేల రూపా యలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ అక్కేనపల్లి బాలరాజు,బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీవాస్ గౌడ్, తాటికొండ కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మరపాక కవిత–మనోహర్, వార్డు సభ్యు లు నీల మధు శ్రీనివాస్, పెరబోయిన కుమార్ యాదవ్ , నాయకులు మేకల మల్లేష్ యాదవ్, దాసరి యాదగిరియాదవ్, అక్కనపల్లివెంకటయ్య, అైనపల్లి రాజు, ముక్కముల రాజు యాదవ్, పులిగిల్ల రాజు యాదవ్, సాయి రెడ్డి బాలరాజు, నీల కుమార్, మరపాక నాగరాజు, దాసరి యాదయ్య ,శ్రీనివాస్, కుమార్, ముదిరాజ్ కులపెద్దలు పాల్గొన్నారు.



## జయప్రదంగా ముగిసిన పిడిఎస్యు 23వ రాష్ట్ర మహాసభలు

**పి డి ఎస్ యు మహాసభల సందర్భంగా పుస్తకాల ఆవిష్కరణ**




**వరంగల్ ఎంజీఎం, జనవరి 7(జనంసాక్షి) :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు 23వ రాష్ట్ర మహాసభలు వరంగల్ నగరంలో ఘనంగా జరిగాయి ఐదవ తేదీన వరంగల్ హనుమకొండ ఏకశిలా పార్కు నుండి ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం వరకు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించారు.అనంతరం 6 7 తేదీలలో వరంగల్ నగరంలోని అబ్బున్స్ ఫంక్షన్ హాల్ లో మహాసభలు జరుపుకున్నారు.ఈ మహాసభలలో ఆరవ తేదీన జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ జేఎన్యు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు విద్యారంగ సమస్యలపై ప్రసంగించారు.ఏడవ తేదీన గత మహాసభ నుండి నేటి వరకు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమాలు గురించి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడపంగి నాగరాజు కార్యదర్శి నివేదికను హాజరైన సభ్యులకు అందజేశారు.చర్చ అనంతరము ఆ నివేదికను మహాసభ ప్రతినిధులు ఆమోదించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ప్రచురించిన లిమల్లీ డి టెన్షన్ గుది బండేలి మరియు సంక్షోభంలో విద్యారంగం అనే రెండు పుస్తకాలను పి డి ఎస్ యు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ ఆవిష్కరించారు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహాసభల ఆహ్వాన సంఘం నాయకులు రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, బండి కోటేశ్వరరావు లతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ లు ఉన్నారు.ఈ మూడు రోజులు జరిగిన కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు నాటికలు కళారూపాలు విప్లవ గీతాలు ఆలపించారు.

## సడల్ సంరక్షణ అభియాన్‌పై అవగాహన సదస్సు



**ములుగు, జనవరి07 (జనం సాక్షి) :** జాతీయ రోడ్డు భద్రత మహెూత్సవం 2026 లో భాగంగా జనవరి ఫస్ట్ నుండి 31 జనవరి వరకు జరిగే రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాలనుసారం 7 జనవరి 2026 నుండి 11 జనవరి 2026 వరకు రోడ్డు మరియు భవనముల శాఖ ములుగు జిల్లా ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం రోజున రోడ్ సేఫ్టీ అవగాహన ర్యాలీని డిస్ట్రిక్ట్ ఆర్ అండ్ బి ఆఫీసర్ బి. శ్యాంసింగ్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ .జీవన్ కుమార్ మాట్లాడుతూ రోడ్ పైకి వచ్చిన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి సీట్ బెల్ట్ పెట్టుకుని మాత్రమే వాహనాలు నడపాలని సమ్మక్క సారక్క మహా జాతర ఉన్నందున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి నిర్దేశించిన వేగంలోనే వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఈ రామ్మూర్తి మరియు సిహెచ్.సారయ్య, సుధాకర్, హరీష్, వెంకటేష్, అవినాష్,కృష్ణ సాయి, సరిత, శివ, రమేష్, సదానందం, సమ్మయ్య, మొగిలి మొదలగు ఆర్ అండ్ బి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మంలో జనవరి 18న సీపీఐ భారీ బహిరంగ సభ



**నూగూర్ వెంకటాపురం జనవరి 7(జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 18వ తేదీన ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు తెలిపారు. బుధవారశీ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పీడిత, తాడిత, పేద ప్రజల హక్కుల కోసం, హరిజన, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై గత వంద సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ సభకు సిపిఐ కార్యకర్తలు, పార్టీ అభిమానులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేస్తున్న భూపాల్ నగర్ సర్పంచి వార్డ్ మెంబర్



**ములుగు, జనవరి 7 (జనం సాక్షి) :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా భూపాల్ నగర్ గ్రామం సర్పంచ్ నాయిడి రమణారెడ్డి,వార్డు మెంబర్ గడ్డం భద్రయ్య పందికుంట బస్ స్టాప్ వద్ద ఏడాదికాలంగా పనిచేయని చేతిపంపుకు వారు మరమ్మతులు చేపట్టారు.నిత్యం గ్రామ ప్రజలు భూపాల్ నగర్ నుంచి హనుమకొండ పోయేందుకు సుమారు రెండు కిలోమీటర్లు నడిచి బస్ స్టాప్ వద్దకు వచ్చి బస్సు కోసం చూస్తూ దాహానికి అల్లాడిపోతున్న ఆ గ్రామ ప్రజల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టాలని తెలిపారు.ఈ నేపథ్యంలో బస్టాండ్ వద్ద నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన చేతిపంపు చెడిపోవడంతో దానిని మరమ్మతు చేసే నాధుడే కరువయ్యాడు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచి రమణారెడ్డి,వార్డు సభ్యులు భద్రయ్యలు తమను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని హామీలు ఇవ్వడం జరిగింది.ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్న ప్రజాప్రతినిధులు స్పందించి మొదట బోరు మరమ్మతు చేయించి ప్రజలకు సౌకర్యం కల్పించారు.బోరును మరమ్మతు చేయించిన వారిలో సర్పంచ్ నాయుడు రమణారెడ్డి,వార్డు సభ్యులు గడ్డం భద్రయ్య లు సిబ్బంది బుర్రి సుగుణ, జీ.ఓదెలు, కారోబార్ సాధం నరేష్ లతో కలిసి బోరు మరమ్మతు పనుల్లో పాలుపంచుకున్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన చెవుల ఝాన్సీ రాకేష్



**స్టేషన్ ఘన్ పూర్,జనవరి 07 ( జనం సాక్షి) :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్ కుల పెద్దమనిషి మరబోయిన గట్టయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకు న్న గ్రామ కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి చెవుల ఝాన్సీరాకేష్ బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని అధర్యపడొద్దు అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పి 50 కేజీ బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మ్యూర మహేందర్, సామాజిక కార్యకర్త మారబోయిన దశరథ, గోవిందు అశోక్, పలపాటి రాజిరెడ్డి, పులిగిల్ల రవీందర్, రంగు రమేష్, గోవిందు లింగసామి,గాదర్ రామచందర్, గోవిందు కొమురయ్య, మారబోయిన యాకరాజు, పులిగిల్ల రాహుల్ యాదవ్, వెలకంటి మహేష్, గండి భాస్కర్, మారబోయిన నరేష్, చెల్లోజు వైకుంఠ చారి, పులిగిల్ల రవి, మ్యూర సంతోష్, గోవిందు వెంకటేష్,పులిగిల్ల అనిల్ , మారుబోయి న శేఖర్ తదిరదులు పాల్గొన్నారు.